తెలుగు డైలీ డిజిటల్
# సిరి
...People Voice | www.siridaily.com
శనివారం, జనవరి 11, 2025 | సంపుటి-1 సంచిక-31 పేజీలు - 10
The Largest Readers Local Digital



# ప్రాథమిక విద్య బలోపేతమే ధ్యేయం!

- ఎస్‌జీటీలకు ఎమ్మెల్సీ ఓటు హక్కు కల్పించాలి
- పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరిస్తా
- ప్రాథమిక పాఠశాలలో తరగతికో ఉపాధ్యాయుడు కావాలి
- ఉద్యమ నేతగా, ఉపాధ్యాయుల వారధిగా గుర్తింపు ఉంది
- గెలిపిస్తే సమస్యలపై గళమెత్తుతా
- సిరి ప్రత్యేక ఇంటర్వ్యూలో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సంకినేని మధుసూదన్‌రావు

## విద్యారంగంలో పెనుమార్పులకు శ్రీకారం చుట్టాలి

రాష్ట్రంలో ప్రాథమిక విద్య బలోపేతానికి కృషి చేయడమే కాకుండా సుదీర్ఘంగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల సమస్యలపై మండలిలో గళమెత్తి పరిష్కారానికి కృషి చేస్తానని ఉమ్మడి కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సెకండరీ గ్రేడ్ టీచర్స్ యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షులు సంకినేని మధుసూదన్‌రావు వెల్లడించారు. తెలంగాణ ఉద్యమకారుడిగా పోరాటం చేసి ఉపాధ్యాయ సమస్యలపై గొంతుకగా నిలిచిన తనను గెలిపిస్తే అన్ని రంగాలకు ప్రాధాన్యతనిచ్చి అభివృద్ధికి శాయశక్తులా పాటుపడతా అంటూ ఆయన చెప్పారు. ఈ సందర్భంగా సంకినేని మధుసూదన్ రావుతో సిరి ప్రతినిధితో ప్రత్యేకంగా మాట్లాడారు.

(ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్)

వివరాలు 2లో

# మార్మోగిన హరి నామస్మరణ

- ఉమ్మడి జిల్లాలో ఘనంగా వైకుంఠ ఏకాదశి పర్వదినం
- వైష్ణవాలయాలలో అభిషేకాలు.. ఉత్తర ద్వార దర్శనం
- ఆలయాల్లో కిక్కిరిసిన భక్తజనం





వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా ఉమ్మడి మెదక్ జిల్లాలో హరినామ స్మరణ మార్మోగింది.. ప్రధాన వైష్ణవాలయాలలో ఉదయం నుండే భక్తులు తండోపతండాలుగా తరలివచ్చి ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాలుపంచుకున్నారు. వైకుంఠ ఏకాదశి నాడు ఉత్తర ద్వారం ద్వారా స్వామిని దర్శనం చేసుకుంటే అనంత పుణ్యం లభిస్తుందని భక్తుల విశ్వాసం. ఈ సందర్భంగా మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట జిల్లాలలో రామాలయం, వెంకటేశ్వర స్వామి ఆలయాలలో వేలాదిగా భక్తులు తరలివచ్చి పూజా కార్యక్రమాలలో పాలుపంచుకున్నారు.

10

సంగారెడ్డి ప్రతినిధి, (సిరి న్యూస్)

## సంక్షేమం, అభివృద్ధి
# రెండు కళ్లు



- ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లేది కలెక్టర్లే
- కలెక్టర్ల పనితీరే.. ప్రభుత్వ పనితీరుకు కొలమానం
- అనర్హులకు రైతు భరోసా ఇవ్వొద్దు
- భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు మాత్రమే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా
- రాష్ట్రంలో వన్ రేషన్.. వన్ స్టేట్ విధానాన్ని తీసుకురాబోతున్నాం..
- జనవరి 26 న అంత్యంత ప్రతిష్టాత్మక పథకాలను అమలు చేయబోతున్నాం
- నిర్లక్ష్యం కనిపిస్తే కఠిన చర్యలు తప్పవు
- కలెక్టర్ల సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

8



# వెలిమెల భూములు సక్రమమైనవే

- వాటిల్లో ఎలాంటి అవకతవకలు లేవు
- ఆరోపణలు ఖండించిన గ్రీన్ మార్క్ డెవలపర్స్ సంస్థ
- నిరాధారమైన ఆరోపణలు చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటాం
- న్యాయవాదుల హెచ్చరిక

8

సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం మండలంలోని వెలిమెల గ్రామంలో ఎలాంటి భూ కుంభకోణాలు జరగలేదని గ్రీన్ మార్క్ డెవలపర్స్ సంస్థ ప్రకటించింది. శుక్రవారం సంగారెడ్డిలోని ఓ హోటల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వెలిమెల భూములపై వస్తున్న ఆరోపణలపై సంస్థ న్యాయవాదులు వేణుమాధవరావు, రంగారెడ్డి, ఎర్రం రెడ్డి, శ్రీనివాస ప్రసాద్‌లు వివరణ ఇచ్చారు.

- సంగారెడ్డి, (సిరి న్యూస్)

# హ్యాపీ బర్త్ డే హన్మంతన్న

- ఘనంగా మైనంపల్లి హన్మంతరావు జన్మదినోత్సవ వేడుకలు
- క్యాంప్ కార్యాలయంలో కేక్ కేట్ చేసిన మున్సిపల్ చైర్మెన్ తొడుపునూరి చంద్రపాల్
- మెదక్ పట్టణ ఏరియా ఆసుపత్రిలోని రోగులకు పండ్ల పంపిణీ

9








# ప్రాథమిక విద్య బలోపేతమే ధ్యేయం!

రాష్ట్రంలో ప్రాథమిక విద్య బలోపేతానికి కృషి చేయడమే కాకుండా సుదీర్ఘంగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల సమస్యలపై మండలిలో గళమెత్తి పరిష్కారానికి కృషి చేస్తానని ఉమ్మడి కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సెకండరీ గ్రేడ్ టీచర్స్ యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షులు సంకినేని మధుసూదన్‌రావు వెల్లడించారు. తెలంగాణ ఉద్యమకారుడిగా పోరాటం చేసి ఉపాధ్యాయ సమస్యలపై గొంతుకగా నిలిచిన తనను గెలిపిస్తే అన్ని రంగాలకు ప్రాధాన్యతనిచ్చి అభివృద్ధికి శాయశక్తులా పాటుపడతా అంటూ ఆయన చెప్పారు. ఈ సందర్భంగా సంకినేని మధుసూదన్‌రావుతో సిరి ప్రతినిధితో ప్రత్యేకంగా మాట్లాడారు.

(ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్)

## ● విద్యారంగంలో పెనుమార్పులకు శ్రీకారం చుట్టాలి ●



- ఎస్‌జీటీలకు ఎమ్మెల్సీ ఓటు హక్కు కల్పించాలి
- పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరిస్తా
- ప్రాథమిక పాఠశాలలో తరగతికో ఉపాధ్యాయుడు కావాలి
- ఉద్యమ నేతగా, ఉపాధ్యాయుల వారధిగా గుర్తింపు ఉంది
- గెలిపిస్తే సమస్యలపై గళమెత్తుతా...
- సిరి ప్రత్యేక ఇంటర్వ్యూలో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సంకినేని మధుసూదన్‌రావు



### సిరిః ఎన్నికల్లో మీ ఎజెండా ఏమిటి ?

**మధుసూదన్‌రావు ః** ప్రత్యేక ఎజెండా అని కాకుండా విద్యావ్యవస్థలో మార్పులు తీసుకురావడమే తన ఎజెండా. ప్రతి ఒక్క పేద విద్యార్థికి ఉచిత అందించాలి. ఓవైపు విద్యా వ్యవస్థలో మార్పు కోరుతూనే విద్యను బోధించే ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తాం. పట్టభద్రులు అయిన నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి. ప్రతియేడు జాబ్ క్యాలెండర్ ప్రకటించాలి. ఎందరో నిరుద్యోగులు జాబ్ క్యాలెండర్ కోసం ఎదురు చూస్తున్నారు. ఉద్యోగ ప్రకటన పట్ల చిత్తశుద్ధితో పనిచేస్తాం.

### సిరి : ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయడానికి కారణం ?

**మధుసూదన్‌రావు ః** రాష్ట్రంలో విద్య, వైద్యం ఉచితంగా అందినప్పుడే సత్ఫలితాలను సాధించగలుగుతాం. ప్రస్తుత పరిస్థితుల్లో విద్యారంగంలో పెనుమార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉంది. విద్యావ్యవస్థలో సంస్కరణలు చేయాలి. ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను పరిష్కరించాలంటే పోరాడేతత్వం, గొంతు విప్పే నాయకులు అవసరం. అందుకే ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగిన తాను విద్యావంతలు కేటగిరిలో ఎమ్మెల్సీగా నిలబడుతున్నాను.

### సిరిః ఎస్‌జీటీలకు ఓటు హక్కుపై మీ అభిప్రాయం ?

**మధుసూదన్‌రావుః** అసలు సమస్య అదే. ఉపాధ్యాయులుగా ఎంపికైన సెకండరీ గ్రేడ్ టీచర్లకు ఇప్పటి వరకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించలేదు. ఎన్ని ప్రభుత్వాలు మారినా, నాయకులు గెలుపొందినా వారి స్వప్రయోజనాలకే పని చేశారు. తనను గెలిపిస్తే ఎస్‌జీటీలకు ఎమ్మెల్సీ ఓటు హక్కు కల్పించడమే తన ప్రధాన ఎజెండా. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 58వేల ఎస్‌జీటీ ఉపాధ్యాయులు ఉన్నారు. వారందరి ఓటు ఎంతో ప్రధానమైనది. ప్రభుత్వాలు ఎస్జీటీలకు కూడా ఓటు హక్కు కల్పించాలన్నదే తన ఉద్దేశ్యం.

### సిరిః ప్రాథమిక విద్యలో మార్పు తెస్తారా ?

**మధుసూదన్‌రావుః** రాష్ట్రంలో విద్యావ్యవస్థను గాడిలో పెట్టాల్సిన అవసరం ఉంది. విద్యావ్యవస్థలో ప్రాథమిక విద్యకు ఎంతో ప్రాధాన్యత ఉంది. ముందుగా ప్రాథమిక విద్యను బలోపేతం చేస్తేనే విద్యావ్యవస్థ మెరుగుపడుతుంది. ప్రాథమిక పాఠశాలల్లో ప్రతి తరగతికి ఉపాధ్యాయుడు అనేదే మా నినాదం. ప్రస్తుతం ప్రాథమిక పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత వల్ల ప్రాథమిక దశలోనే గండి పడుతుంది. ఉన్నత పాఠశాలల్లో సబ్జెక్టు టీచర్లను ఏర్పాటు చేస్తున్న ప్రభుత్వాలు ప్రాథమిక విద్యను పట్టించుకోలేదు. దీంతో విద్యార్థులకు న్యాయమైన విద్యను అందించలేక పోతున్నాం. ఈ విధానానికి స్వస్తి పలికి ప్రాథమిక పాఠశాలల్లో తరగతికి ఉపాధ్యాయుడు, ప్రధానోపాధ్యాయుడిని నియమించాలన్నదే మా పోరాటం. కచ్చితంగా ప్రాథమిక విద్యను బలోపేతం చేయడమే తమ లక్ష్యం.

### సిరిః మీరు పట్టభద్రుల స్థానం నుండి ఎందుకు పోటీ చేస్తున్నారు ?

**మధుసూదన్‌రావుః** వాస్తవానికి తాను టీచర్ ఎమ్మెల్సీగా పోటీ చేయాల్సింది. కానీ ఎస్‌జీటీలకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు లేకపోవడంతో పట్టభద్రుల అభ్యర్థిగా రంగంలో ఉన్నాను. ఎస్‌జీటీలుగా ఉన్న టీచర్లకు ఓటు హక్కు కల్పించకపోయినా చాలామంది ఎస్‌జీటీలు పట్టభద్రులుగా ఉన్నారు. వారి సహకారంతోనే పట్టభద్రుల అభ్యర్థిగా పోటీ చేస్తున్నాను. తన పోరాటం కూడా ఎస్జీటీల న్యాయమైన సమస్యల సాధనకే పాటుపడతా.

### సిరిః మీకు ఏ పార్టీ మద్దతు ఉంది ?

**మధుసూదన్‌రావుః** తాను అందరివాడిని. తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించాను. ఉద్యమకారుడిగా, ఉపాధ్యాయ నేతగా చాలా పోరాటాలు చేశాను. ఉద్యమంలో కేసీఆర్‌కు వెన్నంటి ఉన్నాం. తనకు పార్టీల మద్దతు ఎలావున్నా ఎస్జీటీ ఉపాధ్యాయులు, పట్టభద్రుల సహకారం ఉంది. తాను గెలుస్తానన్ననమ్మకం కలిగింది. ఎస్జీటీల మద్దతు తనకు సంపూర్ణంగా ఉంది. తమ సమస్యలను పరిష్కరించేందుకు ఏ పార్టీ ముందుకొచ్చి కోరినా ఆ పార్టీ మద్దతు తీసుకుంటాం.



# భక్తి శ్రద్ధలతో వైకుంఠ ఏకాదశి వేడుకలు

- శ్రీ రాయగిరి వెంకటేశ్వర ఆలయంలో ఉత్తరద్వారా దర్శనం చేసుకున్న భక్తులు
- ప్రత్యేక పూజలు నిర్వహించిన గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ సుహాసిని రెడ్డి

## ఉత్తర ద్వారా దర్శనం చేసుకున్న గ్రంధాలయ సంస్థ చైర్ పర్సన్ సుహాసిని రెడ్డి

వైకుంఠ ఏకాదశి పురస్క రించుకొని మండల పరిధి వెల్మ కన్న శ్రీ రాయగిరి వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు మెదక్ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్ పర్సన్ శిలుముల సుహాసిని రెడ్డి ఆలయ పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీ ర్వచనం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఆలయ కమిటీ ,భజన మండలి, గ్రామ పెద్దలు, మాజీ సి డి సి చైర్మన్ చిలుముల దుర్గారెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ బిజెపి పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కాజీపేట రాజేందర్ , బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు కాజీపేట రాకేష్, బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సారా రామా గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పట్లోరి శ్రీనివాసరావు, పిఎసిఎస్ సొసైటీ డైరెక్టర్ గాదే రాయగిరి, మాజీ సర్పంచులు చిలుముల వెంకటేశ్వర రెడ్డి శివాంజనేయులు, ఎల్లం శేకులు, రజిని సుధాకర్, పాండ్ర శోభా నర్సింగ్ రావు, బి ఆర్ ఎస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్లు రవి సాగర్ సారా ప్రతాప్ గౌడ్, కర్రోళ్ల విట్టల్ ,రెడ్డి నర్సింలు ,కాయిత లక్ష్మణ్ బాగులు ,నాయకులు , మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు ప్రముఖులు, వివిధ గ్రామాల నుండి భారీగా తరలి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.



**కౌడిపల్లి జనవరి 10 (సిరి న్యూస్):** వైకుంఠ ఏకాదశి మహా పర్వదినాన్ని పుర స్కరించుకొని భక్తులు అత్యంత భక్తిశ్ర ద్ధలతో జరుపుకున్నారు శుక్రవారం మండల పరిధిలోని వెల్మకన్నా గ్రామంలో వెలిసిన శ్రీ రాయగిరి వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు ముందుగా ఆలయ పూజారులు రాఘవేంద్ర, శ్రీనివాస్, సాయి, స్వామి వారికి పంచామృతాభిషేకం, ప్రత్యేక అలంకరణ పూజలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు వివిధ గ్రామాల నుండి భారీగా తరలివచ్చిన భక్తులు ఉత్తరద్వార దర్శనం చేసుకున్నారు ఆలయ కమిటీ భజన మండలి భక్తుల కోసం అన్ని ఏర్పాతను చేశారు ఆలయ ప్రాంగణంలో భజన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేకంగా నిలిచాయి వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని నిర్వాహకులు ఆలయాన్ని రకరకాల పుష్పాలతో విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు.

## వైభవంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు

**ఉత్తర ద్వారంలో రామయ్యను దర్శించుకుని పులకించిన భక్తజనం**



**చేగుంట జనవరి 10 (సిరి న్యూస్)** మెదక్ జిల్లా చేగుంట పట్టణ కేంద్రంలో ఉన్నటువంటి శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో శుక్రవారం ముక్కోటి ఏకాదశి సందర్భంగా రామయ్య ఉత్తర ద్వారం ద్వారా భక్తులకు దర్శనం ఇవ్వగా, ఆ సుందర దృశ్యాన్ని తిలకించి పులకించిన భక్తజనులు, అనంతరం ఆలయంలో జై శ్రీరామ్... జై జై శ్రీరామ్ అంటూ జయ జయధ్వానాలు చేశారు. ఈ సందర్భంగా వేదపండితులు ముక్కోటి విశిష్టతను హాజరైన భక్తులకు వివరించారు, ఈ సందర్భంగా ఉత్సవాలు నిర్వహణలో సహకరించిన భక్తులకు,ధాతలకు,పాత్రికేయులకు ఆలయ కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## ఉచిత వైద్య శిబిరంలో ఉచిత పరీక్షలు, మందుల పంపిణీ

**శిబిరం ప్రారంభించిన భారతి నగర్ డివిజన్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి**

**రామచంద్రపురం, జనవరి 10 (సిరి న్యూస్)**



రామచంద్రపురం డివిజన్ పరిధిలోని మెథడిస్ట్ చర్చ్ ప్రాంగణంలో భారతి నగర్ 111 డివిజన్ పాస్టర్లు, సురక్ష సేవ సంఘం ఆధ్వర్యంలో హాండ్ ఆఫ్ హోప్ ఆశ్రయం వారి సౌజన్యం తో ఉచిత వైద్య శిబిరంను ఏర్పాటు చేశారు. శుక్రవారం వైద్య శిబిరాన్ని భారతి నగర్ డివిజన్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సింధు మాట్లాడుతూ ఈ వైద్య శిబిరం యందు అన్ని రకాల సాధారణ వైద్య సమస్యలకు ఉచిత వైద్య పరీక్షలతో పాటు ఉచితంగా మందులు అందించడం జరిగిందని అన్నారు.18రకాల రక్త పరీక్షలు, బి.పి, షుగర్, కంటి,దంత,ఈ.సి.జి,ఎక్స్ రే తదితర పరీక్షలు చేయడం జరుగుతుం ది అన్నారు.దీనిని డివిజన్ వాసులు సద్వినియోగం చేసుకోవాలని కార్పొరేటర్ కోరారు.ఈ కార్యక్రమం లో భారతి నగర్ డివిజన్ పాస్టర్లు ప్రశాంత్, జయరాజ్, టిమొతీ, అమృతరావు, శ్యం, విఠల్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- సంగారెడ్డి జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు మల్లెపల్లి రవీందర్ రెడ్డి
- తహల్దార్ కు వినతి పత్రం అందజేసిన బిజెపి నాయకులు



**జిన్నారం జనవరి 10 (సిరి న్యూస్)** జిన్నారం కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా మోసం చేస్తుందని ఆరోపిస్తూ సంగారెడ్డి జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు మల్లెపల్లి రవీందర్ రెడ్డి మండల నాయకులు తహసిల్దార్ కి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా బిజెపి నాయ కులు మాట్లాడుతూ రైతు కూలీలకు రైతు భరోసా ఏడాదికి 12 వేల రూపాయలు ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు రైతులకు భారతీయ జనతా పార్టీ అండగా ఉంటుం దని అన్నారు. జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి వి రాజిరెడ్డి కిసాన్ మోస జిల్లా ఉపాధ్యక్షులు అంజిరెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు ఈ మధుసూదన్ రెడ్డి జిన్నారం మండల బిజెపి అధ్యక్షులు కొత్త కాపు జగన్ రెడ్డి జిల్లా సీనియర్ నాయకులు దోమడుగు రమేష్ చింతల యాదగిరి మండల అధ్యక్షులు సుధాకర్ బూతు అధ్యక్షులు ప్రవీణ్ వీరేష్ అశోక్ దుర్గేష్ బిజెపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## వైభవంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు



**వెల్దుర్తి, జనవరి 10(సిరి న్యూస్)** వెల్దుర్తి పట్టణ కేంద్రంలో గల శ్రీ వెంకటేశ్వర దేవాలయంలో శుక్రవారం రోజున ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని వెల్దుర్తి గ్రామ ప్రజలు ఉత్తర ద్వారం ద్వారా స్వామివారిని దర్శించుకుని స్వామివారికి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. ఆలయ పూజారి గిరీశ్వర్ శర్మ ఆధ్వర్యంలో ముక్కోటి ఏకాదశి విశిష్టను గ్రామ ప్రజలు, భక్తులకు తెలియజేయడం జరిగింది. జగ్గా అశోక్ గౌడ్, కొమిరి శెట్టి సురేష్, కైలాస్ సంతోష్ కుమార్, కమిరిశెట్టి రమేష్చంద్రగుప్త, భైరవదాసు నంబూద్రిగుప్తా, గ్రామప్రజలు భక్తులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న కూచిపూడి నాట్య ప్రదర్శన



**అందోల్, జనవరి 10 (సిరి న్యూస్)** వైకుంఠ ఏకాదశి సందర్భంగా జోగిపేట నుండి గీత యజ్ఞశ్రీ కూచిపూడి అకాడమీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంగారెడ్డి వైకుంఠ పురంలో నిర్వహించిన కూచిపూడి నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. కూచిపూడి నాట్య ప్రదర్శనకు తల్లిదండ్రులు పిల్లలు తోపాటు చాలామంది హాజరైనారు. వేదపండితులు ముక్కోటి విశిష్టతను హాజరైన భక్తులకు వివరించారు, జెల్ల రక్షిత,దీపిక, సంగీత, వర్షిత, నాగలక్ష్మి, యోగశ్రీ, అన్విక, ప్రణిత, విషస్వి,వీళ్లతో పాటు 92నాట్య ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా ఉత్సవాలు నిర్వహణలో సహకరించిన భక్తులకు,ధాతలకు,పాత్రికేయులకు ఆలయ కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## విద్యుత్ షాట్ సర్క్యూట్ వల్ల అగ్రిప్రమాదం

**రూ. 50 వేల ఆస్తి నష్టం**



**వెల్దుర్తి, జనవరి 10 (సిరిన్యూస్)** వెల్దుర్తి మండలం ధర్మారం గ్రామంలో విద్యుత్ షాట్ సర్క్యూట్ వల్ల గ్రామంలో నివసిస్తున్న టంట లక్ష్మీనారాయణ పెంకు టింట్ల బట్టలు బియ్యము టీవీ, నిత్యవసర సామాగ్రి కాలిపోవడం జరిగింది ఈ విషయం తెలుసుకున్న వెల్దుర్తి మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ నర్సింగ్ యాదవ్, ధర్మారం మాజీ సర్పంచ్ శంకర్ రెడ్డిలు జరిగిన ప్రమాదం, నష్టపోయిన వాటి గురించి వివరాలు సేకరించడం జరిగింది.

### ఘనంగా మాజీ ఎమ్మెల్యే
## హనుమంతరావు జన్మదిన వేడుకలు
### రగ్గులు పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీధర్ రెడ్డి



**రామాయంపేట జనవరి 10 (సిరి న్యూస్ )** రామయంపేట పట్టణంలో పాట ఆయా గ్రామాల్లో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు జన్మదిన వేడుకలను శుక్ర వారం ఘనంగా నిర్వహించడం జరిగింది. రాయపూర్ గ్రామంలో అన్నదాన కార్య క్రమం చేపట్టి కార్యకర్తలు నాయకులు జన్మదిన వేడుకల్లో పాల్గొనడం జరిగింది. రామ యంపేటలో టిపిసిసి కార్యదర్శి చౌదరి సుప్రభాత రావు మాట్లాడుతూ నియోజకవర్గం లోని అన్ని మండలాల్లో హనుమంతరావు జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. రామయంపేటలో కేక్ కట్ చేసి కార్యకర్తలతో జన్మదిన వేడుకల్లో పాల్గొన్నట్లు ఆయన తెలిపారు. పార్టీ నాయకుడు శ్రీధర్ రెడ్డి నిరు పేదలకు రగ్గులు పంపిణీ చేయడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. నిరుపేదలకు పార్టీతో పాటు హనుమంతరావు సేవలు అందేలా కృషి చేయ దం జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# రైతులు దళారులను ఆశ్రయించి
# మోసపోకూడదు

- మార్కెట్ కమిటీ చైర్మన్ సాయి చరణ్
- జహీరాబాద్‌లో కందుల కేంద్రాన్ని ప్రారంభించిన సాయి చరణ్




**జహీరాబాద్ జనవరి 10 (సిరి న్యూస్)** రైతులు కంది కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని, దళారుల ను ఆశ్రయించి మోసపోవద్దని జహీ రాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎ సాయి చరణ్ అన్నారు. జహీరాబాద్ మా ర్కెట్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవా రం నాడు కందుల కొనుగోలు కేంద్రాన్ని వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి తో కలిసి ప్రారం భించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పా టుచేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొ ని మాట్లాడుతూ కంది రైతులను ఆదుకునే ఉద్దేశంతో కొనుగోలు కేంద్రా న్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నా రు. ప్రభుత్వ మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద కందులు కొనుగోలు చేయడం జరు గుతుందని సూచించారు. కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవంలో ఎఎంసి డైర క్టర్లు కండెం సుజాత, శేఖర్, వంశీ, జాపార్, కిషన్ రాథోడ్, మల్లారెడ్డి, రైకోడ్ నర్సింహులు, శంకర్ పటేల్, సత్వార్ పిఎ సిఎస్ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి, మార్కెట్ సెక్రటరీ శ్రీనివాస్, వీర్శెట్టి, అశోక్, ఎడిఎ బిక్షపతి, కాంగ్రెస్ నాయకులు ఉగ్గెల్లి రాములు, ఖాజా మీయ పాల్గొన్నారు.

### ఏడుపాయల లో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి
## హనుమంతరావు జన్మదిన వేడుకలు



**పాపన్నపేట, 10 జనవరి (సిరి న్యూస్)** కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు జన్మదిన వేడుకలు శుక్రవారం ఏడుపాయల దేవస్థానం వద్ద పాపన్నపేట కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోవింద్ నాయక్ మాట్లాడుతూ వన దుర్గ మాత ఆశీస్సులతో మైనంపల్లి హనుమంతరావు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని మెదక్ ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఆకాం క్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రశాంత్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్ చౌదరి, శ్రీకాంతప్ప, సతీష్, రమేష్ గౌడ్, మల్లప్ప వెంకటేశ్వర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, ప్రేమ్ రాథోడ్ భరత్ గౌడ్ విటల్ లక్ష్మణ్ చోటు తదితరులు పాల్గొన్నారు.

### జడ్పిహెచ్ఎస్ లో ఘనంగా సంక్రాంతి సంబరాలు



**చిలిపిచెడ్ జనవరి 10 (సిరిన్యూస్)** సోమక్క పేట ఉన్నత పాఠశాలలో సంక్రాంతి పండగ సంద ర్భంగా రంగవల్లి మరి యు గాలిపటాలు విద్యా ర్థులు ఎగరవేయడం జరి గింది. రంగవల్లుల ద్వారా విద్యార్థులలో సృజనాత్మ కతను, నైపుణ్యాలను బయటకు తీయడంలో తోడ్పడుతుందని రంగవల్లులో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. మండల విద్యాధికారి పి విఠల్ మాట్లా డుతూ పండగను సంతోషంగా చేసుకోవాలని గాలిపటాలు ఎగరవేసినప్పుడు జాగ్రత్త ఉండా లని విద్యా ర్థులకు తెలియజేయడం జరిగింది. పాఠశాల ఉపాధ్యాయులు అజయ్ యాదగౌడ్ మోహన్ మహేష్ సుధారాణి విజయ సంగీత పాల్గొన్నారు.

### కరస్ గుత్తిలో
## క్రికెట్ టోర్నమెంట్
### మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సచిన్ పటేల్



**నారాయణఖేడ్ జనవరి10(సిరి న్యూస్)** నాగల్ గిద్ద మండలంలోని కరస్ గుత్తి గ్రామంలో అక్షర సంక్రాంతి ఈ సంవత్స రానికి 25 సంవత్సరాలు పూర్తి చేసు కుంటున్న సందర్భంగా పీకేఆర్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరుగు తుంది. కావున నారాయణఖేడ్ నియోజ కవర్గం కర్ణాటక సరిహద్దులోగల గ్రామ లు పాల్గొంటారని క్రికెట్ టోర్నమెంట్ యొక్కడా 11న ప్రారంభం 12న ఉంటుందని ఎంట్రీ ఫీజు 1111 రూపా లు కలదు అన్నారు ప్రథమ బహుమతి 21000 ద్వితీయ బహుమతి 11000 రూపాయలతో టోఫి అందిస్తామని నాగల్ గిద్ద మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సచిన్ పటేల్ తెలిపారు. అధిక సంఖ్యలో పాల్గొని 25వ సంవత్సరం ము గింపు ఘనంగా నిర్వహించాలని గ్రామ యువత ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ కర్ణాటక సరిహ ద్దులో గల అంతరాష్ట్ర క్రికెట్ టోర్నమెం ట్ గా పేర్కొంటారని తెలిపారు. ఇతర వివరాలకు ఫోన్ నెంబర్ సంతోష్ ముల్గే 6304571184 సంప్రదించగలరు.

### భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటిన మహనీయుడు స్వామి వివేకానంద: లక్ష్మీపతి




**రామాయంపేట జనవరి10(సిరి న్యూస్)** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రామ యంపేట శాఖ ఆధ్వర్యంలో ఈనెల 12 స్వామి వివేకానంద 161వ జయంతిని పురస్కరించుకొని ర్యాలీ నిర్వహించి అనంతరం స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిద్దిపేట మెదక్ జిల్లా సంఘటన మంత్రి లక్ష్మీపతి మాట్లాడుతూ భారతదేశాన్ని జాగృతము చెయ్యడమే కాకుండా అమెరికా, ఇంగ్లాండులలో యోగ, వేదాంత శాస్త్రములను తన ఉపన్యాసముల ద్వారా, వాదనల ద్వారా పరిచయము చేసిన ఖ్యాతి అతనికి ఉంది. అతని వాగ్ధాటికి ముగ్ధులైన అమెరికా ప్రజానీకం బ్రహ్మరథం పట్టింది. ప్రతి ఒక్క విద్యార్థి మహనీయుని బాటలో నడవాలని కోరడం జరిగింది. నాయకులు బండారి ప్రశాంత్ నగర కార్యదర్శి హరిహర, సంయుక్త కార్యదర్శి నవీన్ అర్జున్ సాయి కార్య కర్తలు ఆదర్శ్ కిరణ్ నరేందర్ సైఫ్ శశాంక్ వంశీ దీక్షిత్ తదితరులు పాల్గొన్నారు.

### వైకుంఠ ఏకాదశి వేడుకల్లో చింత సాయినాథ్



**సంగారెడ్డి, జనవరి 10 (సిరి న్యూస్)** వైకుంఠ ఏకాదశి సందర్భంగా సంగారెడ్డి పట్టణ శివారులోని వైకుంఠపురం ఆలయంలో సంగారెడ్డి ఎమ్మెల్యే తనయుడు చింత సాయినాథ్ సతీ సమేతంగా ఉత్తర ద్వార దర్శనంతో పాటు ప్రత్యేక పూజల్లో పాల్గొ న్నారు. ఆలయ పూజారి దంపతులను ఆశీర్వదించారు.

# కాంట్రాక్ట్ కార్మికులను అన్యాయం చేస్తున్న
# ఎంఆర్ఎఫ్ యాజమాన్యం

- కాంట్రాక్ట్ కార్మికులను అన్యాయం చేస్తున్న ఎంఆర్ఎఫ్ యాజమాన్యం
- వారి పక్షాన టీపీఎస్ పోరాడుతుంది.
- తెలంగాణ ప్రజాశక్తి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు దొడ్ల వెంకట్

**సంగారెడ్డి, జనవరి 10 ( సిరి న్యూస్ )** సదాశివపేట పట్టణ పరిధిలో గల ఎంఅర్ ఎఫ్ కంపెనీ యాజమాన్యం కాంట్రాక్ట్ కార్మికులకు అన్ని విధాలుగా అన్యాయం చేస్తుంది. ఈ సందర్భంగా తెలంగాణ ప్రజాశక్తి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు దొడ్ల వెంకట్,ఏం అర్ ఎఫ్ కాంట్రాక్ట్ కార్మికుడు గంగోజీ పేట రవి మాట్లాడుతూ.... కంపనిలో పర్మింటెంట్ కార్మికులతో సమానంగా పని చేస్తున్నా కాంట్రాక్ట్ కార్మికులను చులకన చేసి వారికి దక్కాల్సిన ఫలితం ఇవ్వకపోవడం చాలా బాధాకరం. కొన్ని సంవత్సరాలుగా పని చేస్తున్న కనీసం టీ నెంబర్ కూడా ఇవ్వకపోవడం చాలా బాధాకరం. కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన చట్టం ప్రకారం ప్రతి కార్మికుడికి 20 వేలకు పైగా వేతనం ఇవ్వాలి. కానీ కార్మికుల పొట్ట కొడుతూ వారి రక్తాన్ని పీల్చుకొని వారి కష్టార్జితం పై బ్రతుకుతున్నారు. పరిశ్రమలో పర్మినెంట్ కార్మికులతో సమానంగా పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు సరైన సదుపాయాలు కల్పించడంలో యాజమాన్యం పూర్తిగా విఫలమైందని ఆయన అన్నారు. ఇప్పటికైనా కాంట్రాక్ట్ కార్మికులు అందరూ ఏకమై తమ హక్కుల గురించి పోరాడుతున్న గంగోజిపేట రవికి పూర్తి మద్దతు తెలిపి తమ హక్కులను సాధించుకోవాల్సిన అవసరం ఎంతైనా



ఉందని, అదేవిధంగా స్థానిక ప్రజాప్రతినిధులు ఎంపీ ఎమ్మెల్యేలు వారి పక్షాన పోరాడి వారికి మద్దతు తెలియజేయాలని కోరుతున్నాము. తమకు దక్కాల్సిన సదుపాయాలను అందించని పక్షంలో పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని అన్నారు.

# అనంత పద్మనాభ స్వామిని దర్శించుకున్న పట్లోళ్ల సుధాకర్ రెడ్డి



**నారాయణఖేడ్ జనవరి 10 (సిరి న్యూస్)** కర్ణాటక లోని బీదర్ పట్టణం లో ప్రసిద్ది చెందిన కుంబర్వడ అగ్రారం శ్రీ అనంతపద్మనాభ స్వామి దేవాలయం లో వైకుంఠ ఏకాదశి సందర్భంగా అనంత పద్మనాభ స్వామి వారిని జిల్లా కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల సుధాకర్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్,పండరి రెడ్డి మాజీ ఎంపీటీసీ,సర్వేశ్,సమల సంగాన్నా,శ్రీనివాస్, హన్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్న
# పట్లోళ్ల సుధాకర్ రెడ్డి



**నారాయణఖేడ్ జనవరి 10 (సిరి న్యూస్)** నారాయణఖేడ్ మండల పరిధిలోని హన్మంతరావుపెట్ గ్రామం లో ప్రసిద్ది చెందిన వెంకటేశ్వర స్వామి దేవాలయం లో శుక్రవారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా శ్రీ వేంకటేశ్వరస్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన పట్లోళ్లసుధాకర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు మరియు కొండాపూర్ పీఠాధిపతి సంగ్రం మహారాజ్ ఈ కార్యక్రమంలో వారితో పాటు పండరి రెడ్డి,నారాయణ మాజీ ఎంపీటీసీ,అశోక్ సెట్ ,సర్వేశ సెట్ ,దుర్గయ్య, సంగమేశ్వర్, హన్మా రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి పటాన్ చెరు డివిజన్ ప్రెసిడెంట్ గా నడిపి ఆనంద్ రెడ్డి



**పటాన్ చెరు, జనవరి 10 (సిరి న్యూస్):** భారతీయ జనతా పార్టీ పటాన్ చెరు 113 వ డివిజన్ ప్రెసిడెంట్ గా నడిపి ఆనంద్ రెడ్డి నియామకమయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన నడిపి ఆనంద్ రెడ్డి.. తన నియామకానికి సహకరించిన మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు, సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ ఎదుగుదల కోసం నిరంతరం పాటుపడతానని చెప్పారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోడీ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలలో వివరిస్తామని అన్నారు. సహకరించిన ప్రతి జిల్లా సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

# చాకరిమెట్ల ఆలయంలో వైకుంఠ ఏకాదశి ప్రత్యేక పూజలు



**శివ్వంపేట జనవరి 10 (సిరి న్యూస్)** మెదక్ జిల్లా శివ్వంపేట మండలం చాకరిమెట్ల శ్రీ సహకార ఆంజనేయస్వామి ఆలయం వద్ద వైకుంఠ ఏకాదశి పూజలు ఘనంగా నిర్వహించారు. ఆలయ చైర్మన్ ఆంజనేయ శర్మ ఆలయ ప్రధాన అర్చకులు శాస్త్రుల దేవదత్త శర్మఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించి భక్తులకు ఉత్తర ద్వార దర్శనం కల్పించారు.వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని దర్శనానికి వచ్చే భక్తులకు ఈవో శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ చైర్మన్ ఆంజనేయ శర్మ ప్రధాన అర్చకులు దేవదత్త శర్మ దేవిశ్రీ ప్రభు శర్మ శ్రీ హర్ష శ్రీ చరణ్ శ్రీవత్సవ శర్మ ఆలయ సిబ్బంది రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన
# మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



**నారాయణఖేడ్ జనవరి 10(సిరి న్యూస్)** నిజాంపేట్ మండలం గమ్య నాయక్ తండాకు చెందిన గమ్య నాయక్ భార్య మృతిచెందిన విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించిన నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి, వారితోపాటు మాజీ సర్పంచ్ నవబ్ పటేల్, నాయకులు హెమ్లా నాయక్, భూమయ్య, గంగారం, లక్ష్మణ్, ఉన్నారు.

## సీతారాములను దర్శించుకున్న
# నగేష్ షేట్కార్



**నారాయణఖేడ్ జనవరి 10 (సిరి న్యూస్)** వైకుంఠ ఏకాదశి సందర్భంగా నారాయణఖేడ్ పట్టణములో గల పురాతన రామ మందిరంలో శ్రీ సీతారామచంద్రస్వామి వారిని ఉమ్మడి జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నగేష్ షేట్కార్. దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి వారి క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ వివేకానంద మహేందర్, పాండు,విట్టల్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్‌లో ప్రతిభ కనబరిచిన అంకిత్ కుమార్



**సంగారెడ్డి, జనవరి 10 ( సిరి న్యూస్)** రాష్ట్రస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్లో జడ్పిహెచ్ఎస్ ఇస్నాపూర్ విద్యార్థి అంకిత్ కుమార్ ప్రథమ బహుమతి సాధించారు. డిజాస్టర్ మేనేజ్మెంట్లో ప్రథమ బహుమతి సాధించినట్లు భాస్కర్ దేశ్ తెలిపారు. విద్యార్థిని, కోచ్ను జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. వెంకటేశ్వర్లు, డి సి ఈ బి సెక్రటరీ లింభాజి , జిల్లా సైన్స్ అధికారి పి. సిద్దారెడ్డి అభినందించారు.సంగారెడ్డి జిల్లా నుండి దక్షిణ భారతదేశానికి ఎంపిక కావడం జరిగింది. వారు ఈనెల 20 నుండి 26 వరకు పుదుచ్చేరిలో ఎగ్జిబిషన్లో అంకిత్, ఆయన గౌడ్ భాస్కర్ దేశ్ పాల్గొననున్నారు.

# రంగులు పంపిణీ చేసిన కౌన్సిలర్



**రామాయంపేట జనవరి 10 (సిరి న్యూస్)** మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని పదవ వార్డులో శుక్రవారం కౌన్సిలర్ చిలుక గంగాధర్ ముగ్గులు పంపిణీ చేశారు. మల్కాజ్‌గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు జన్మదిన పురస్కరించుకొని సంక్రాంతి పర్వదినం సందర్భంగా ఇంటింటికి వెళ్లి రంగుల ప్యాకెట్లను అందజేశారు. ప్రతి ఇంటి ముందు ముగ్గులు వేసుకునే విధంగా రంగులు పంపిణీ చేసినట్లు కౌన్సిలర్ గంగాధర్ తెలిపారు. ఈరోజు జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న మైనంపల్లి హనుమంతరావు ఆయురారోగ్యాలతో కలకాలం జీవించాలని ఆ భగవంతుని కోరుకుంటున్నాను తెలిపారు. రామాయంపేట అభివృద్ధికి, యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు మైనంపల్లి హనుమంతరావు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. గతంలో రామాయంపేట అభివృద్ధికి ఏ ఒక్క నాయకుడు కృషి చేయలేదని నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్యే రోహిత్ రావు సహకారంతో రామాయంపేట అభివృద్ధి, యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కౌన్సిలర్ చిలక గంగాధర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు శీలం వెంకట్ రెడ్డి, చిలుక స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## నేడు రెండు సబ్ స్టేషన్ల పరిధిలో

# విద్యుత్ సరఫరాకు అంతరాయం

### మెదక్ ట్రాన్స్కో ఏడీఈ మోహన్‌బాబు



**మెదక్, జనవరి 10 సిరి న్యూస్:** మెదక్ మండలంలోని మంబోజి పల్లి, ర్యాలమడుగు విద్యుత్తు సబ్ స్టేషన్ల మరమ్మతులు, ఇతర కరెంట్ పనులు చేయనున్న నేపథ్యంలో మెదక్ మండలంలోని మంబోజి పల్లి ర్యాలమడుగు సబ్స్టే షన్పరిధిలో గ్రామాల్లో శనివారం విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని మెదక్ ట్రాన్స్కో ఏడీఈ మోహన్బాబు, రూరల్ ఏఈ రాజ్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు శనివారం ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఆయా గ్రామాల్లో కరెంట్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ఏడీఈ, ఏఈ లు పేర్కొన్నారు. ఈ విషయంలో ఆయా గ్రామాల ప్రజలు తమకు సహకరించాలని ఏడీఈ మోహన్‌బాబు, ఏఈ రాజ్ కుమార్ కోరారు.

## మల్లంపేటలో ఘనంగా వైకుంఠ ఏకాదశి

- ప్రత్యేక పూజలు నిర్వహించిన శ్రీశ్రీశ్రీ మాధవనంద సరస్వతి
- స్వామి పూజల్లో పాల్గొన్న మాజీ ఎంపీపీ చందన ప్రశాంత్ రెడ్డి



**పాపన్నపేట, జనవరి 10, ( సిరి న్యూస్):** మండల పరిధిలోని మల్లంపేటలో శ్రీ హరహర క్షేత్రంలో శుక్రవారం వైకుంఠ ఏకాదశి పర్వదినం వేడుకలు అత్యంత వైభవంగ జరిగాయి. ఉదయం నుంచి భక్తులు ఆలయానికి తరలివచ్చి స్వామి వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. వేడుకలకు శ్రీశ్రీశ్రీ మాధవనంద సరస్వతీ స్వామి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా స్వామి వారికి పాపన్నపేట మాజీ ఎంపిపి దంపతులు చందన ప్రశాంత్ రెడ్డి ప్రత్యేక ఆహ్వానం పలికారు. అనంతరం భక్తులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా హరహర క్షేత్రం కమిటీ సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిసిసి డైరెక్టర్ పి.మోహన్ రెడ్డి,ఆలయ పూజారి ప్రభులింగం,సభ్యులు చెన్నగౌడ్, కొరబోయిన రమేష్,కొమ్మ శ్రీనివాస్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

## ఆటో ఢీ మహిళా మృతి

**గుమ్మడిదల, జనవరి 10 సిరి న్యూస్:** బొంతపల్లి పారిశ్రా మిక వాడలోని ప్రగతి పాలిమర్స్ పరిశ్రమలోఆటో వెనుక తీస్తూ ఉండగా మహిళా మృతిని సంఘటన శుక్ర వారం చోటు చేసుకుంది. కార్మికుల, స్థాని కుల కథనం ప్రకారం గుమ్మడిదల మండల పరిధిలోని దోమడుగు పంచాయతీలోని ప్రగతి పాలిమర్స్ పరిశ్రమంలో మెటీరియల్ తీసుకొని వచ్చిన ఆటో వెనుకకు తీస్తుండగా అదే గ్రా మానికి చెందిన భాగ్య అని కార్మికురాలికి బలంగా ఢీకొట్టడంతో ఆమె అక్కడికి అక్కడే మృతి చెందినదని స్థానికులు తెలిపారు. గత ఏడు సంవత్సరాలుగా అదే పరిశ్రమలు పనిచేస్తుంది. ప్రతి రోజు మాదిరిగానే శుక్రవారం పరిశ్రమకు వెళ్లి పనిచేస్తుండగా ఈ ఘటన జరిగింది. దీంతో తలకు తీవ్రగాయా లై భాగ్య అక్కడికక్కడే మృతి చెందింది. కార్మికురాలికి న్యాయం చేయాలని కుటుంబ సభ్యులు పరశు రాం పరిశ్రమ ఎదుట ఆందోళన చేపట్టారు.

## విద్యార్థులకు న్యాయ అవగాహన సదస్సు



**సంగారెడ్డి, జనవరి 10 (సిరి న్యూస్)** సంగారెడ్డి జిల్లా న్యాయాసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం కొత్లాపూర్ మహాత్మాజ్యోతిబా పూలే బాలికల రెసిడెన్సియల్ పాఠశాలలో విద్యార్థలకు న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. న్యాయ అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. రమేష్‌మాట్లాడుతూ పిల్లలకు అన్ని చట్టలపైనా అవగాహనా ఉండాలి అన్నారు. అందరు క్రమశిక్షణగా ఉండాలి అన్నారువిద్యార్థులకు, ఉపాధ్యాయులు న్యాయ పరమైన విషయాలలో ఉచిత న్యాయ సహాయం అందిస్తామని ఏదైనా న్యాయ సహాయం కోరినచో న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయం, సంగారెడ్డిని సంప్రదించాలన్నారు.ఈ సదస్సు నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. రమేష్ ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు



**మెదక్, జనవరి 10 సిరి న్యూస్:** వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం మెదక్ మండల పరిధిలోని మాచవరం లో రామాలయం ఆలయంలో పూజలు అభిషేకాలు నిర్వహించారు. అనంతరం రామాలయంలో స్వామివారి పల్లకి సేవలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతశ్రీ వెంకటేశ్వర స్వామి వారి కృపతో జిల్లా ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో సుభిక్షంగా, ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పూజారి రాజు గుమ్మడి ప్రసాద్ శ్రీనివాస్ రావు బెల్లం చెంచయ్య. గుంటుపల్లి సాంబశివరావు. చాగంటి రవి లక్ష్మీనారాయణ కొర్రగుంట హరిబాబు . గుమ్మడి హరిబాబు ఆల శ్రీనివాసరావు. కాలభరత్ దాసరి సాంబయ్య మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రంగనాథ స్వామినీ దర్శించుకున్న

# ఆర్డీవో పాండు



**అందోల్, జనవరి 10 (సిరి న్యూస్)** అందోల్ లో రంగనాథ స్వామి ఆలయంలో ఆర్డీవో పాండు శుక్రవారం రంగనాథ స్వామి దర్శనం చేసుకున్నారు.రంగనాథ ఆలయంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా ప్రత్యే పూజలు చేశారు. ఈ సందర్భంగా వేదపండితులు ముక్కోటి విశిష్టతను హాజరైన భక్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో చిదిరే శ్యామ్ నాథ్ శర్మ ఆలయ ప్రధాన అర్చకులు తోట్ల రామకృష్ణ, రంగనాథ స్వామి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఉత్సవాలు నిర్వహణలో సహకరించిన భక్తులకు,ధాతలకు, ఆలయ కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

# డాక్టర్‌గా మారిన అటెండర్

**శివ్వంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో సమయానికి రాకుండా సమయం కాకుండానే వెళ్లిపోతున్న సిబ్బంది.**

**సిబ్బంది ఇష్టారాజ్యం, పట్టించుకోని జిల్లా వైద్యధికారులు**



**శివంపేట్ జనవరి 10 (సిరి న్యూస్)**

ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించడానికి ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చు చేసి వైద్యులను, సిబ్బంది నియమిస్తే, జిల్లా అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో సిబ్బంది ఇష్టానుసారంగా వ్యవహరిస్తు న్న తీరుకు నిలువెత్తు నిదర్శనం శివ్వంపేట ప్రభుత్వ ఆసుపత్రి. శుక్రవారం గాయ లతో పాఠశాల విద్యార్థులు ఆసుపత్రికి రాగా సమ యం కాకుండానే ఆసుపత్రి నుండి డ్యూటీ సి బ్బంది అంత వెళ్లిపోవడంతో అటెండర్ సతీ ష్ వైద్యుని అవతారమెత్తి అన్ని తానై కట్టుకట్టి పంపించాడు. సమయం మధ్యాహ్నం మూ డు గంటలు కాక ముందే ఆర్థోపెటిక్ డాక్టర్ పవన్ తో పాటు మిగతా సిబ్బంది కూడ విధుల నుండి ఇంటికెళ్లిపోవడం జరిగినది. ఆసుపత్రి విధులకు హాజరయ్యేటప్పుడు సమయాని కిరారు, ఇంటికి పోయేటప్పుడు మాత్రం సిబ్బంది ఇష్టమే. జిల్లా ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడంతోనే ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది సమయపాలన పాటించడం లేదని రోగులు మండిపడుతున్నారు.

# వృద్ధురాలిని హత్యచేసిన దుండగులు

**మాసాయిపేట జనవరి 10 (సిరి న్యూస్)** మూసాయిపేట మండల కేంద్రంలో కెనరా బ్యాంక్ లో డబ్బులు తీసుకొని వెళుతుండగా చందయ్యపేట క్రాస్ ఎక్స్ రోడ్డు మార్గంలో గుర్తుతెలియని దుండగులు వృద్ధురాలని బంగారం కోసం ముక్కు కోసి కొట్టిపడేశారు. మృతురాలు అక్కింపేట గ్రామానికి చెందిన కిష్టమ్మ గుర్తించినట్లు స్థానికులు తెలిపారు. మఈతు మాసాయిపేట మండల కేంద్రంలో ఎలాంటి సీసీ కెమెరాలు లేకుండా ఉండడంతో దుండగులు తప్పించుకున్నారు వెంటనే పోలీస్ అధికారులు స్పందించి విచారణ చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఇలాంటి ఎన్నో ఘోరాలు జరుగుతున్న మాసాయిపేట మండల కేంద్రంలో పట్టించుకునే నాథుడే కరువయ్యారు అని మాసాయిపేట గ్రామస్తులు మహమ్మద్ అక్బర్ బిక్షపతి చెబుతున్నారు. మాజీ వార్డు సభ్యులు భాస్కర్ ఇంటిముందు చెట్లు పెద్దగా పెంచుకోవడం వలన సీసీ కెమెరాలో మృతురాలిని హత్యచేసిన దుండగుడి ఆనవాళ్లు దొరకలేదని బిక్షపతి తెలిపారు. మృతురాలు ఏ విధంగా చనిపోయింది ఎవరు హత్య చేశారు పోలీసులు విచారణ చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# రెస్టారెంట్ లో ప్రేమజంట ఆత్మహత్య

**మునిపల్లి, జనవరి 10 (సిరి న్యూస్)** మునిపల్లి మండలం బూస రెడ్డి పల్లి శివారులో సింగూరు ప్రాజెక్టు కట్ట పక్కన ఉన్న హరిత రెస్టారెంట్లు ప్రేమ జంట ఆత్మహత్య చేసుకుంది. పోలీసులు, హోటల్ నిర్వాహకులు తెలిపిన వివరాల ప్రకారం గురువారం సాయంత్రం హరిత రెస్టారెంట్లు రూము అద్దెకు తీసుకుని ఓ ప్రేమ జంట ఉన్నారు. హోటల్ గదిలో ఫ్యానుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్టు గుర్తించారు. ఆత్మహత్య చేసుకున్న ప్రేమ జంట వివరాలు తెలియవలసి ఉంది. పోలీసులు ఈ మేరకు వివరాలు సేకరిస్తున్నారు.



# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

**డి.ఎస్.పి రవీందర్ రెడ్డిసిజిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో క్రీడా పోటీలను ప్రారంభించిన డిఎస్‌పి, ట్రస్ట్ ఛైర్మన్ గోవర్ధన్**



**గుమ్మడిదల, జనవరి 10 (సిరి న్యూస్)** క్రీడలు శారీర దారుఢ్యం తో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని పటాన్చెరువు డిఎస్పి రవీందర్ రెడ్డి అన్నారు శుక్రవారం మండల కేంద్రమైన గుమ్మడిదల సిజిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఓపెన్ టు ఆల్ వాలీబాల్ , కబడ్డీ క్రీడోత్సవాలను ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నతనం నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. పట్టుదల ఉంటే ఏదైనా సాధించగలమన్నారు. క్రీడా పోటీలలో ప్రతి ఒక్కరూ గెలుపు ఓటమిలు పట్టించుకోకుండా క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలన్నా రు. సి జి ఆర్ ట్రస్ట్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులకు క్రీడల పట్ల ఆసక్తి కలిగించే విధంగా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని అన్నారు. విద్యార్థి దశ నుంచి క్రీడల పట్ల మక్కువ ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి, నరేందర్ రెడ్డి, తాసిలార్ గంగాభవాని, ఎంపీడీవో ఉమాదేవి, ఎస్సై మహేశ్వర్ రెడ్డి ,సూర్యనారాయణ, కాళ్ళ కంటి రవీందర్ రెడ్డి ,ఆకుల సత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మంజీర విద్యాలయంలో సంక్రాంతి సంబురాలు

**బాలికలకు రంగవల్లుల పోటీల నిర్వహణ**

**రామయంపేట జనవరి 10 (సిరి న్యూస్)**




స్థానిక మంజీరా విద్యాలయంలో ముందస్తుగా సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా విద్యార్థినిలు రంగవల్లుల పోటీలో పాల్గొని చక్కగా ముగ్గులు వేయడం జరిగింది .చిన్నపిల్లలకు భోగి పళ్ళు పోసి వాళ్లని ఆశీర్వదించడం జరిగింది. భోగిమంటలు వేసి పతంగులు ఎగురవేసి పాఠశాల అంతా పండుగ వాతావరణంతో నృత్యాలతో మారుమోగింది. వాసవి మాట్లాడుతూ విద్యార్థులకు సంక్రాంతి పండుగ ఎందుకు జరుపుకుంటాము అనేది వివరించడం జరిగింది. సంక్రాంతి అంటే అంటే మిక్కిలి క్రాంతి .కొత్త క్రాంతి మన జీవితాలలో వెలుగు నింపుతుందని సూర్యుడు మకర రాశిలో ప్రవేశించడాన్ని మకర సంక్రమణం అంటారు. సూర్యుడు దక్షిణాయనం నుంచి ఉత్తరాయణంలోకి అడుగుపెడుతున్నటువంటి కాలమిది. అందుకే ఈ పండుగను మూడు రోజుల పాటుగా జరుపుకుంటారు. మొదటి రోజున భోగిగా జరుపుకుంటారు. భోగి రోజు ఇంట్లో ఉండేటటువంటి పాత వస్తువులు అన్నిటిని మంటలుగా వేస్తారు. నాలుగు రోడ్ల కూడలిలో పెద్ద మంటగా వేసి చీకటిని పారదోలి దారిద్రం అంతా తొలిగిపోయి నూతన విధానాలకు నాందిగా జరుపుకుంటారు. చిన్న పిల్లలకి ఆ రోజు సాయంత్రం సూర్యునికి ప్రీతిపాత్రమైనటువంటి పండగ కావున రేగిపల్లతో, నాణెలతో చెరుకు గడలతో, పూలు పళ్ళు కలిపి పెద్ద వాళ్ళందరూ చిన్నపిల్లలపై వేసి వాళ్లకి సూర్య భగవానుని అనుగ్రహం ప్రసాదించాలని దీవిస్తారు .రెండవ రోజు సంక్రాంతి పండగ జరుపుకుంటారు సంక్రాంతి రోజు ఇంటి ముందు ఉదయాన్నే పేడతో అలికి చక్కని ముగ్గులు వేసి గొబ్బెమ్మలు పెట్టి ఇంటి ముందు పాలు పొంగించి అంతా మంచే జరగాలని కోరుకుంటారు . రకరకాల పిండి వంటలు చేసుకుంటారు .చలి నుంచి కాపాడుకోవడానికి శరీరానికి శక్తిని ఇచ్చేటటువంటి బెల్లముతో తయారుచేసినటువంటి నువ్వుల ఉండలు, అరిసెలు ఇలాంటి పిండివంటలు ఎక్కువగా చేసుకుంటారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సురేష్ కుమార్ కరస్పాండెంట్ జితేందర్ రెడ్డి వాసవి, మౌనిక, మీనా, శ్రీశైలం సంధ్య ,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా మైనంపల్లి జన్మదిన వేడుకలు

**సిద్దిపేట, జనవరి 10 సిరి న్యూస్:** నంగునూరు మండల కేంద్రంలో శుక్రవారం యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో మల్కాజ్‌గిరి మాజీ శాసనసభ్యులు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు జనహృదయనేత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేదల పెన్నిధి పెద్దలు మైనంపల్లి హనుమంతరావు జన్మదిన వేడుకల ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక వెంకటేశ్వర ఆలయంలో జిల్లా యువజన ప్రధాన కార్యదర్శి సాదుల పవన్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సొప్పరి. అఖిల్, చిత్రం.భాను, రజినీ,ఉల్లి. రాకేష్, శేఖర్, నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.





- వాటిల్లో ఎలాంటి అవకతవకలు లేవు
- ఆరోపణలు ఖండించిన గ్రీన్ మార్క్ డెవలపర్స్ సంస్థ
- నిరాధారమైన ఆరోపణలు చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటాం
- న్యాయవాదుల హెచ్చరిక

# వెలిమెల భూములు సక్రమమైనవే

**సంగారెడ్డి, జనవరి 10(సిరి న్యూస్):** సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం మండలంలోని వెలిమెల గ్రామంలో ఎలాంటి భూ కుంభకోణాలు జరగలేదని గ్రీన్ మార్క్ డెవలపర్స్ సంస్థ ప్రకటించింది. శుక్రవారం సంగారెడ్డిలోని ఓ హోటల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వెలిమెల భూములపై వస్తున్న ఆరోపణలపై సంస్థ న్యాయవాదులు వేణుమాధవరావు, రంగారెడ్డి, ఎర్రం రెడ్డి, శ్రీనివాస ప్రసాద్ లు వివరణ ఇచ్చారు. సమావేశంలో న్యాయవాదులు మాట్లాడుతూ వెలిమెల శివారులో కోట్ల రూపాయల భూముల అక్రమాలు జరిగాయంటూ కొందరు చేస్తున్న ఆరోపణలను వారు ఈ సందర్భంగా ఖండించారు. గ్రామానికి చెందిన మహిపాల్ గౌడ్ అనే వ్యక్తి తన స్వార్థ ప్రయోజనాల కోసమే తమపై దుష్ప్రచారం చేసు న్నారని ఆరోపించారు. తాము చట్టబద్ధంగా కొనుగోలు చేసిన భూములపై ఆరోపణలు చేయడాన్ని న్యాయవాదులు తప్పుబట్టారు. వెలిమెలలో 85 ఎకరాల భూమిని ఆక్రమించుకున్నట్లు అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం మండలం వెలిమెల, రంగారెడ్డి జిల్లా మండలంలోని కొండకల్ గ్రామాల సరిహద్దుల్లో భూములను తమ సంస్థ పేరుపై పట్టదారుల నుంచి కొనుగోలు చేశామని తెలిపారు. ఇందుకు సంబంధించిన పత్రాలను ఈ సందర్భంగా చూపించారు. మహిపాల్ గౌడ్ అనే వ్యక్తి చెరువులు, ప్రభుత్వ భూములు కబ్జా చేశారని అధికారులు తేల్చారని పేర్కొన్నారు. సదరు వ్యక్తి తమపై ఆరోపణలు చేయడం తగదన్నారు. వెలిమెల భూముల విషయంలో ఎవరైనా నిరాధారమైన ఆరోపణలు చేస్తే తాము న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని న్యాయవాదులు హెచ్చరించారు. రెండు గ్రామాల మధ్య ఉన్న సరిహద్దుల వివాదాన్ని పరిష్కరించేందుకు అధికారులు పారదర్శకంగా సర్వే నిర్వహించి హద్దులు ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. వెలిమెల శివారులో బిలాదాఖలు లేదని రెవెన్యూ అధికారులు నిర్ధారించినప్పటికీ కొం తమంది తప్పుడు ఆరోపణలు చేస్తున్నార న్నారు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లు

- కలెక్టర్ల సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**మెదక్, సిరి న్యూస్ :** పేదల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి తమ ప్రభుత్వానికి రెండు కళ్లలాంటివని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజా ప్రభుత్వం పేదల కోసం పని చేస్తుందనే నమ్మకం,విశ్వాసం కల్పించాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్లపైనే ఉందని అన్నారు. జిల్లా కలెక్టర్లే ప్రభుత్వానికి అసలైన ప్రతినిధులని ప్రభుత్వానికి మంచి పేరు రావాలన్నా గొప్ప పేరు రావాలన్నా కలెక్టర్లే నిర్ణయాత్మక పాత్రను పోషిస్తారని ముఖ్యమంత్రి అన్నారు. ఇటీవల ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల గణన సర్వేను విజయవంతంగా పూర్తి చేసినందుకు అన్ని జిల్లాల కలెక్టర్లను అభినందించారు. ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలు, అమలు చేసే పథకాలన్నీ ప్రజల్లోకి తీసుకెళ్లేది కలెక్టర్లేనని,వారి పనితీరే ప్రభుత్వ పని తీరుకు కొలమానమవుతుందని అన్నారు. కలెక్టర్లు ఎప్పటికప్పుడు తమ పనితీరును మెరుగుపరుచుకోవాలని సూచించారు. కొంతమంది కలెక్టర్లు ఇప్పటికీ ఆఫీసుల్లోనే కూర్చొని పని చేయాలనుకుంటున్నారని, క్షేత్ర స్థాయి పర్యటనలకు వెళ్లాలని గతంలో చెప్పిన విషయాన్ని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. సమస్యలు వచ్చినప్పుడు సమర్థవంతంగా ఎదుర్కోవాలని అప్రమత్తం చేశారు. జనవరి 26 తరువాత జిల్లాలో పర్యటించనున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. ఆకస్మిక తనిఖీలు చేస్తానని, ప్రభుత్వ వ్యవస్థలో ఎక్కడ నిర్లక్ష్యం కనిపించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. క్షేత్ర స్థాయి అధికారులను కూడా అప్రమత్తం చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. మహిళా ఐఏఎస్ అధికారులతో పాటు ఐపీఎస్ అధికారులు కూడా నెలలో ఒక్కసారైనా బాలికల హాస్టల్స్ విజిట్ చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అక్కడే రాత్రి బస చేయాలని చెప్పారు. సచివాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన జిల్లా కలెక్టర్ల సదస్సులో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డితో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, సీతక్క, రాష్ట్ర ప్రణాళిక బోర్డు ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, ప్రభుత్వ ప్రధాన సలహాదారు వేం నరేందర్ రెడ్డి పాల్గొన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారితో పాటు అన్ని శాఖల ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు ఈ సదస్సులో పాల్గొన్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్ల పథకాల అమలు, ఆయా పథకాలకు అవసరమైన వివరాల సేకరణ, లబ్దిదారుల జాబితాల తయారీపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 సంవత్సరాలైనందున ఈ జనవరి 26న జరిగే గణతంత్ర వేడుకలకు అత్యంత ప్రాధాన్యముందని, అదే రోజున అదే రోజున నాలుగు అత్యంత ప్రతిష్టాత్మకమైన పథకాల అమలుకు ప్రజా ప్రభుత్వం శ్రీకారం చుడుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. రైతు భరోసాను ఎకరానికి రూ.12 వేలకు పెంచటంతో పాటు, భూమి లేని నిరుపేద కూలీ కుటుంబాలకు రూ.12 వేల నగదు సాయం అందించే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు చేస్తామన్నారు. ఏళ్లకేళ్లుగా రాష్ట్ర ప్రజలు ఎదురుచూస్తున్న కొత్త రేషన్ కార్డులతో పాటు గూడు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామన్నారు. వ్యవసాయ యోగ్యమైన భూములన్నింటికీ రైతు భరోసా చెల్లించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. భూమి లేని నిరుపేద ఉపాధి కూలీ కుటుంబాలను ఆదుకునేందుకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని ప్రారంభించినట్లు సీఎం చెప్పారు. ఆ కుటుంబానికి ఏడాదికి రూ.12 వేల నగదు సాయం అందిస్తామన్నారు. ఏడాదిలో కనీసం 20 రోజులు ఉపాధి హామీ పనులు చేసిన భూమి లేని కుటుంబాలకు ఈ పథకం వర్తిస్తుందని చెప్పారు. గూడు లేని నిరుపేదలకు ఇళ్లను నిర్మించి ఇవ్వాలనేది తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ నెల 11 నుంచి 15 లోగా ఈ పథకాల అమలుకు కావాల్సిన ప్రిపరేటరీ వర్క్ పూర్తి చేయాలని సీఎం సూచించారు. జిల్లా ఇన్‌ఛార్జీ మంత్రుల సారథ్యంలో అన్ని జిల్లాల్లో కలెక్టర్లు, నోడల్ అధికారులతో సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. 24వ తేదీలోగా గ్రామ సభలు పూర్తి చేయాలని ఆదేశించారు.



# పట్టభద్రుల బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా అంజిరెడ్డి

## ఉమ్మడి జిల్లా వ్యక్తికి దక్కడం పట్ల హర్షం

**సంగారెడ్డి, జనవరి 10(సిరిన్యూస్)** పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థులను బీజేపీ పార్టీ అధిష్టానం ప్రకటించింది. ఈ మేరకు నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ బీజేపీ అభ్యర్థిగా చిన్నమైల్ అంజిరెడ్డి పేరును ఖరారు చేసింది. బీజేపీలో రాష్ట్ర నాయకునిగా కొనసాగుతూ మరోవైపు ఎస్ఆర్ ట్రస్టు ద్వారా అనేక సామాజిక కార్యక్రమాలు చేపడుతున్నారు. గత ఏడాది అసెంబ్లీ ఎన్నికల్లో పటాన్‌చెరు నియోజకవర్గం నుండి బీజేపీ తరపున ఎమ్మెల్యే టికెట్టును ఆశించినా అధిష్టానం టికెట్టు కేటాయించలేదు. ప్రస్తుతం అంజిరెడ్డి సతీమణి గోదావరి సంగారెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షురాలిగా కొనసాగుతున్నారు. అంజిరెడ్డికి పార్టీ కార్యకర్తల్లో, యువతలో మంచి క్రేజీ ఉండడంతో అధిష్టానం ఆయనకు ఎమ్మెల్సీ అభ్యర్థిగా అవకాశం కల్పించినట్లు తెలుస్తోంది. కాగా ఉమ్మడి మెదక్ జిల్లాకు చెందిన అంజిరెడ్డికి అవకాశం రావడం పట్ల బీజేపీ శ్రేణులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.




క్యాంప్ కార్యాలయంలో కేక్ కేట్ చేసిన మున్సిపల్ చైర్మన్ తొడుపునూరి చంద్రపాల్

# ఘనంగా మైనంపల్లి హన్మంతరావు బర్త్‌డే వేడుకలు

■ క్యాంప్ కార్యాలయంలో కేక్ కేట్ చేసిన మున్సిపల్ చైర్మన్ తొడుపునూరి చంద్రపాల్ ■ మెదక్ పట్టణ ఏరియా ఆసుపత్రిలోని రోగులకు పండ్ల పంపిణీ







**మెదక్, జనవరి 19 సిరి న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ శాసన సభ్యులు మైనంపల్లి హన్మంతరావు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం మెదక్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మున్సిపల్ చైర్మెన్ తొడుపునూరి చంద్రపాల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.కేక్ కట్ చేసి హన్మంతరావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మెన్ తొడుపునూరి చంద్రపాల్ మాట్లాడుతూ రాష్ట్రంలో గుర్తింపు కల్గిన నాయకుడు మైనంపల్లి హన్మంతరావు అని అన్నారు.అనంతరం చర్చిలో హన్మంతరావు పేరు మీద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పట్టణంలోని కోదండ రామాలయ దేవాలయంలో మైనంపల్లి హన్మంతరావు పేరున ప్రత్యేక పూజలు నిర్వహించారు. మెదక్ పిట్లంబేస్ లోని దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.మెదక్ పట్టణ ఏరియా ఆసుపత్రిలోని రోగులకు పండ్లను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ దాయర లింగం, అవారి శేఖర్, దొంతి లక్ష్మీ ముత్యం గౌడ్, కొర్వి రాములు, షమి, ప్రవీణ్ గౌడ్, రాగి అశోక్, నిఖిల్, దుర్గప్రసాద్, మేడి మధుసూదన్, వసంత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బొజ్జ పవన్, పట్టణ అధ్యక్షులు గూడూరి ఆంజనేయులు, మంగ రమేశ్ గౌడ్, గోదల జ్యోతి క్రిష్ణ, బెస్త పవన్, స్వరూప, హరిత, భూపతి యాదవ్, మందుగుల గంగాధర్, చంద్రబోస్, అహ్మద్, ఉమర్, శివరామక్రిష్ణ, మహ్మద్ సూఫి, డిజె రితీష్, లల్లూ, గూడూరి శంకర్, లింగోజి, శేఖర్, పోచేందర్, గాడి రమేశ్, మైసన్, సాదిక్, అమీర్, మహ్మద్ అన్వర్, ఫసి, ముజాంబిల్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.



# మార్మోగిన హరి నామస్మరణ

- ఉమ్మడి జిల్లాలో ఘనంగా వైకుంఠ ఏకాదశి పర్వదినం
- వైష్ణవాలయాలలో అభిషేకాలు.. ఉత్తర ద్వార దర్శనం



## శ్రీవారిని దర్శించుకున్న సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్

**సంగారెడ్డి, జనవరి 10 (సిరి న్యూస్ )** వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుపతి కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని వేకువజామున దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్న ఎమ్మెల్యే చింతా ప్రభాకర్.ఈ నూతన సంవత్సరం రాష్ట్రంలోని ప్రజలు, సంగారెడ్డి నియోజకవర్గ ప్రజలందరు సుఖసంతోషాలతో అష్టైశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని వేడుకోవడం జరిగినదని తెలిపారు.





**సంగారెడ్డి, జనవరి 10 సిరి న్యూస్:** సంగారెడ్డి పట్టణంలోని వైకుంటపురంలో ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ఉత్తర ద్వారం దర్శనం ప్రశాంతంగా కొనసాగుతోంది, వైకుంఠపురం దేవాలయ అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయడం జరిగింది. తిరుపతిలో జరిగిన సంఘటనను దృష్టిలో పెట్టుకుని, వైకుంటపురంలోని శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకునేందుకు వచ్చే భక్తులను, అడుగడుగునా వాలంటీర్లను ఏర్పాటు చేసి భక్తులకు ఇలాంటి ఇబ్బందులు కలగకుండా మంచినీళ్లు, పులిహోర, చిన్నపిల్లలకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా, వైకుంఠపురం వాలంటీర్స్ ని ఏర్పాటు చేశారు.ముక్కోటి ఏకాదశి పురస్కరించుకొని గంట గంటకి సంఖ్య పెరుగుతుండటంతో పోలీసు అధికారులు, ఆలయ సిబ్బంది, తగు జాగ్రత్తలు తీసుకుంటూ, దర్శనం ప్రశాంతంగా ఎలాంటి తొక్కిసలాటలు జరగకుండా, ఆలయ అధికారులు జాగ్రత్తలు తీసుకున్నారు. అలాగే వైకుంటపురంలో, వచ్చే భక్తుల కోసం గాన కచేరి, భక్తి పాటలు తో ఆర్కెస్ట్రా, చిన్నపిల్లల కూచిపూడి నృత్యాలను ఎంతగానో చూపరులను ఆకట్టుకున్నాయి. చూడడానికి రెండు కళ్ళు చాలు అన్నట్టుగా వచ్చే భక్తులను కనువిందు చేస్తున్నారు కూచిపూడి నృత్యం చిన్నారులు చిన్ని కృష్ణుడి వేషధారణలో అద్భుతమైన వారి నైపుణ్యాన్ని ప్రదర్శించారు.దైవ దర్శనం, ఉదయం సమయంలో రెండు గంటల వరకు సమయం తీసుకున్నారు, భక్తుల సంఖ్య పెరగడంతో, అధికారులు తగు



జాగ్రత్తలు తీసుకొని వెంట వెంటనే భక్తులను పంపించడం జరిగింది. ట్రాఫిక్కు ఎలాంటి అంతరాయం జరగకుండా పోలీసు శాఖ వారు ట్రాఫిక్ పోలీసులను ఏర్పాటు చేసి రోడ్లపై ఎలాంటి వాహనాలు ఆపకుండా పార్కింగ్ స్థలాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేసి వచ్చిపోయే వాహనాలకు ఇబ్బంది కలవకుండా పోలీసులు తగు జాగ్రత్తలు తీసుకున్నారు. తిరుపతిలో జరిగిన సంఘటన దృష్టిలో పెట్టుకొని అన్ని జాగ్రత్తలు తీసుకోవడం వలన ప్రశాంతమైన వాతావరణంలో గోవిందా గోవిందా నామస్మరణతో దద్దరిల్లిపోయింది.ప్రత్యేక ఆకర్షణగా ఆ గోవిందుడికి రంగురంగుల పూలతో అలంకరించడంతో భక్తులు పులకించిపోయారు.

## వెంకటేశ్వరస్వామికి మాజీ ఎంపి పాటిల్ ప్రత్యేక పూజలు

**సంగారెడ్డి, జనవరి 10 సిరి న్యూస్:** వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం సంగారెడ్డిలోని వైకుంఠపురం శ్రీ వెంకటేశ్వర స్వామివారికి జహీరాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యులు బిబిపాటిల్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈకార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు కొండాపురం జగన్, కొవ్వూరు సంగమేశ్వర్, బసవరాజ్ పాటిల్, హనుమంత్ రెడ్డి, అనంత్ రావు కులకర్ణి, రవిశంకర్, శ్రీశైలం యాదవ్, కల్వకుంట్ల యశ్వంత్, సందీప్ తదితరులు ఉన్నారు.





## వెంకటేశ్వర స్వామికి మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి ప్రత్యేక పూజలు

**మెదక్, జనవరి 10 సిరి న్యూస్:** వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం మెదక్ జిల్లా కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం.పద్మ దేవేందర్ రెడ్డి. ఉత్తర ద్వారం ద్వారా స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం శ్రీ కోదండ రామాలయంలో స్వామివారి పల్లకి సేవలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పద్మదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ మెదక్ జిల్లా ప్రజలందరికి వైకుంఠ ఏకాదశి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వానికి, అధికారులకు ప్రజాప్రతినిధులకు మంచి ఆలోచనలు కలిగి ప్రజలకు మంచి సేవ చేయాలని ప్రజలకు రైతులకు ఎలాంటి ఇబ్బందులు పెట్టకుండా సంక్షేమ పథకాలు ప్రజలకు అందించాలని వెంకటేశ్వర స్వామిని కోరుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ ఆర్కే శ్రీనివాస్, పట్టణ పార్టీ కో కన్వీనర్లు గడ్డమీది కృష్ణ గౌడ్, లింగ రెడ్డి,మాజీ కౌన్సిలర్ మాయ. మల్లేశం హవెలిఘనపూర్ మండలం మాజీ జెడ్పిటిసి సుజాత శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు సిహెచ్. శ్రీనివాస్ రెడ్డి నాయకులు ప్రభు రెడ్డి,సంతోష్, శంకర్, మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## హరిహర క్షేత్రంలో నిర్మల జగ్గారెడ్డి

సంగారెడ్డి, జనవరి 10 సిరి న్యూస్: సంగారెడ్డి బైపాస్ రోడ్డు లోని బాలాజీ నగర్ లో శ్రీ వెంకటేశ్వర హరిహర క్షేత్రంలో ముక్కోటి ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని ఉత్తర ద్వారం ద్వారా శ్రీ వెంకటేశ్వర ని దర్శించుకుని టీజీఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి ప్రత్యేక పూజలు చేశారు . పూజా కార్యక్రమంలో తోపాజి అనంత కిషన్, కౌన్సిలర్లు వెంకట్రాజు, ఉదయ భాస్కర్, నాగరాజు మరియు ఆలయ కమిటీ సభ్యులు, అనిల్ కుమార్, శ్రీనివాస్, శివకుమార్ మధుసూదన్ రెడ్డి, అంజయ్య వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.